క్లుప్తంగా

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా విద్యాధికారి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. తమ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించేందుకు ఫీజు రాయితీ కల్పించాలంటూ జర్నలిస్టు సంఘాల బాధ్యులు కలెక్టర్‌కు విన్నవించడంతో ఉత్తర్వులు జారీచేసినట్లు డీఈవో తెలిపారు. అక్రిడిటేషన్ జర్నలిస్టుల పిల్లలకు వందశాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 200 మందికి రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్, రాజేందర్, సతీశ్, గ్రామస్తులు దొమ్మాటి అనిల్, గడ్డమీది తిలక్, తదితరులు పాల్గొన్నారు.

‘నీట్’లో రాష్ట్రస్థాయి ర్యాంకు



ప్రణతి

ముస్తాబాద్: మండలంలోని సేవాలాల్ తండాకు చెందిన భూక్య శ్రీ ప్రణతి నీట్‌లో రాష్ట్రస్థాయిలో 398వ ర్యాంకు సాధించింది. సిద్దిపేట మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న భూ టక్య చందర్‌నాయక్ కూతురు చదువులో చురుకుగా ఉంటుంది. గురువారం వెలువడిన నీట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడంపైచ మండలప్రజలు అభినందనలు తెలిపారు.

గుంతను పూడ్చాలి



బోయినపల్లి: మండలంలోని రామన్నపేట నుంచి అయ్యోరుపల్లి మీదుగా వేములవాడ వెళ్లే రోడ్డు మధ్యలో గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మధ్యలో నుంచి పైప్‌లైన్ కోసం కందకం తవ్వడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. రోడ్డుపై గుంత పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు.

సన్మానం

తంగళ్లపల్లి: యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బండి దేవేందర్ యాదవ్‌ను గురువారం రాళ్లపేటలో యాదవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాళ్లపేట అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి సంజీవ్, సాయి, కనకయ్య, దుర్గయ్య, మహేశ్, ఎల్లయ్య, దేవేందర్, రాజమల్లు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులు అధ్వానం



వెంకట్రావుపల్లెలో గుంతలయమంగా రోడ్డు



రహీంఖాన్‌పేటలో..

- మండలంలో తారు లేచి, గుంతలమయంగా మారిన రోడ్లు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేపట్టని అధికారులు

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలో ఒక వంతడుపుల గ్రామం మీదుగా కరీంనగర్ వెళ్లే రోడ్డు తప్ప మిగతా రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. మండలకేంద్రం నుంచి ముస్కానిపేట మీదుగా వెళ్లే రోడ్డు మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారింది. ఈ రోడ్డును ఫోర్‌వేగా మారుస్తామని మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించినా ప్రభుత్వం మారడంతో పనులు రద్దయ్యాయి. వెంకట్రావుపల్లి నుంచి రేపాక వరకు ఇదే పరిస్థితి. జవారిపేట నుంచి కరీంనగర్ వెళ్లే రోడ్డు, మండలకేంద్రం నుంచి జిల్లాకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ఇల్లంతకుంట నుంచి జిల్లెల్ల క్రాసింగ్ మీదుగా సిరిసిల్ల వెళ్లే రోడ్డుకు సైడ్ బరమ్స్ తేలిపోవడంతో వాహనాలు రోడ్డు కిందకు దించాలంటే భయాందోళనకు గురవుతున్నారు. వల్లంపట్ల నుంచి ఒగులాపూర్ మీదుగా సిరిసిల్ల వెళ్లే రోడ్డు గుంతలయమంగా మారింది. అనంతారం నుంచి రహీంఖాన్‌పేట గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదు. మండలకేంద్రం నుంచి సిరిసిల్లకు వెళ్లే రోడ్డుపై బీటీ లేచిపోయింది. 2021లో రహీంఖాన్‌పేట నుంచి తంగళ్లపల్లి వరకు 16 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపటి పనులు ప్రారంభించారు. వెల్జీపూర్ శివారు నుంచి లక్ష్మీపూర్ పొలిమేర వరకు పూర్తిచేసి మిగతా రోడ్డు పనులు వదిలేశారు. దీంతో మిగిలిన రోడ్డు తారులేచి గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టిసారించి రోడ్ల మరమ్మతు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు .

ప్రతిపాదనలు పంపారు



మండలంలోని రోడ్ల మరమ్మతులపై ప్రతిపాదనలు పంపారు. ఇల్లంతకుంట నుంచి జిల్లెల్ల వరకు డబుల్ రోడ్డు, ఇల్లంతకుంట నుంచి వెంకట్రావుపల్లె సరిహద్దు వరకు ఫోర్‌వే లైన్‌కోసం ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపించారు.

– వెంకటి నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి

త్వరలోనే పనులు



మండలంలోని కొన్ని రోడ్లకు టెండర్లు పిలిచాం. వెల్జీపూర్ రోడ్డు పనులు కొంతవరకు జరిగాయి. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. త్వరలోనే రోడ్ల మరమ్మతులు చేపడుతాం.

– జె రాజేశ్ పీఆర్ఏఈఈ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లోని జంక్షన్ వద్ద ప్రధాన రోడ్డుపై వరదనీరు నిలుస్తోంది. దీంతో వాహనదారులు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడితే నీరు నిలవడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దోమలు వృద్ధి చెంది రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
సంతోష్, కార్యదర్శి, బొప్పాపూర్: సెల్: 9949431891

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

‘నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తీరు సరికాదు’



మాట్లాడుతున్న సబ్బని హరీశ్

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తీరు మార్చుకోవాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో నర్సింగ్ కాలేజీల్లో చాలా రోజులుగా ప్రభుత్వం స్టైఫండ్ రిలీజ్ చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులందరూ మెస్ బిల్లు కడితేనే హాస్టల్‌లో ఉండాలని బెదిరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ పేద విద్యార్థులకు వైద్య విద్య చేరువలో ఉండాలని జిల్లాకో నర్సింగ్ కళాశాల మంజూరు చేసిందని, పక్కా భవనాలు నిర్మించి సిబ్బందిని రిక్రూట్ చేసి అప్పటివరకు ఉన్న స్టైఫండ్‌ను రెట్టింపు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు కనీసం భోసనం అందించలేని పరిస్థితికి తీసుకొచ్చిందన్నారు. వెంటనే స్టైఫండ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులతో పోరాటాలు చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు మెట్టల సాయి దీపక్, రాచమల్ల మోహన్, కనుకుంట్ల వెంకటరమణ, రాచమల్లు రామ్, భరత్, రాము, చిరంజీవి, నరేశ్, సోఫీయాన్, మణిదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

‘స్థానిక’ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

రుద్రంగి: బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు, ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రతి కార్యకర్త బీజేపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు పడాల గణేశ్, అల్లూరి అశోక్ రెడ్డి, బోయిని రాజు, గండి శ్రీనివాస్, అల్లూరి రవీందర్ రెడ్డి ,మల్యాల శ్రీనివాస్, భుక్య నరేశ్, నెవురి కిషన్, తాళ్లపల్లి బాలకిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేకే జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పార్లమెంట్ కోకన్వీనర్ కనిమెని చక్రధర్‌రెడ్డి, సూర దేవరాజు, గడ్డం నర్సయ్య, గోలి వెంకటరమణ, మ్యాన ప్రసాద్, యెల్లె లక్ష్మీనారాయణ, రాగుల జగన్, నేవూరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చేనేతసెల్ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప ఆధ్వర్యంలో స్థానిక శివసాయిబాబా ఆలయంలో కేకే మహేందర్ రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో కేకే మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు చేశారు. రాజీవ్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేకే యువసేన అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తలారి రాణి, వైస్ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్ : పట్టణ పరిధిలోని పెద్దూరులో కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని కమలాకర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్దూరు, ఇప్పలపల్లె ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులతో పాటు, పెద్దూరు మాజీ సర్పంచ్ రమేశ్, ర్యాకం పెద్దనర్సయ్య, చిన్న దేవయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, గోపాల్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పాత బస్టాండ్ లో కేకే జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులు గౌస్, తదితరులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలు

వేములవాడఅర్బన్/వేములవాడ రూరల్/బోయినపల్లి/ముస్తాబాద్/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/రుద్రంగి: జిల్లా వ్యాప్తంగా గురు పౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని మార్కెండేయనగర్, తిప్పాపూర్ షిరిడీ సాయిబాబా ఆలయం, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట సాయిబాబా ఆలయాల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వారాల దేవయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలో గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజన్న ఆలయ ఈవో రాధాబాయి హాజరై మాట్లాడారు. బోయినపల్లి మండలం వరదవెల్లి గుట్టపై దత్త ఆలయంలో భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి పూజలు చేశారు. తడగొండ, ఎన్నంపల్లి సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్తాబాద్, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, రుద్రంగి మండలాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో గురు పూజోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



రుద్రంగిలో గురు పౌర్ణమి వేడుకలు



వేములవాడరూరల్ : హన్మాజీపేటలోని సాయి బాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్



వేములవాడఅర్బన్: గురువులకు సన్మానిస్తున్న రాజన్న ఆలయ ఈవో రాధాబాయి



ఎల్లారెడ్డిపేటలో డాక్టర్ సత్యనారాయణ స్వామిని సన్మానిస్తున్న ఆర్ఎంపీలు



కోనరావుపేట: కనగర్తిలో గురువులకు సన్మానం



బోయినపల్లి: తడగొండ సాయి ఆలయంలో పల్లకి సేవ

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ



పతకంతో కందుకూరి లహరి

సిరిసిల్లటౌన్: నేషనల్ జూనియర్ వుషూ చాంపియన్ షిప్- 2025 పోటీల్లో పట్టణంలోని తారక రామానగర్‌కు చెందిన కందుకూరి లహరి మూడో స్థానంలో నిలిచింది. ఈనెల 1నుంచి జరిగిన పోటీల్లో పాల్గొని కాంస్య పతకం కైవసం చేసుకుంది. నిజామాబాద్‌లో రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం, తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లో జరిగిన సౌత్ జోన్ చాంపియన్ షిప్ పోటీల్లో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాలు అందుకుంది. ఈ సందర్భంగా లహరిని కోచ్ ఎండీ జావిద్, తదితరులు అభినందించారు.

పొగ చూరుతున్న మధ్యాహ్న వంట



నూకలమర్రిలో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న కార్మికురాలు

వేములవాడరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనం వంటకు పొగ చూరుతోంది. కొన్నేళ్లుగా సిలిండర్లు మంజూరు చేయాలని వంట కార్మికులు కోరినప్పటికీ ప్రభుత్వం మంజూరు చేయడం లేదు. వర్షాకాలం కావడంతో కట్టెలు పొయ్యిపై వంట ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే ప రిస్థితి నెలకొంది. ప్రతీనెల రావాల్సిన బిల్లులు కూ డా సకాలంలో అందక ఇబ్బంది పడుతున్నట్లు వా రు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిలిండర్లను మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ శ్రవణ్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గురువారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొట్టు ప్రభాకర్, తుపాకుల సత్యనారాయణ, సత్యం, కట్ట నాగరాజు, సతీశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు



తంగళ్లపల్లి: తంగళ్లపల్లి-సిరిసిల్ల మానేరు వంతెనపై గురువారం రాత్రి కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన బాలంగుల భరత్, రాజు బైక్‌పై తంగళ్లపల్లి వైపు వెళుతన్నారు.ఇతుండా మానేరు వంతెనపై ఓవర్ స్పీడ్‌తో రాంగ్‌రూట్లో వచ్చిన స్విఫ్ట్ కారు ఎదురుగా ఢీకొట్టింది. దీంతో భరత్‌కు కాలు విరగగా రాజుకు కాలు, చెయ్యి విరిగి తీవ్రగాయాల పాలయ్యారు. తంగళ్లపల్లి ఎస్సై ఎం.ఉపేంద్ర చారి ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 అబులెన్స్‌లలో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



సిరిసిల్ల సాయిబాబా ఆలయం వద్ద నిరసన తెలుపుతున్న సిబ్బంది

సిరిసిల్లటౌన్: భక్తులు భద్రాచల రాముడి కోసం అందించిన భూములను అన్యాక్రాంతం కాకుండా చర్యలకు వెళ్లిన ఆలయ ఈవోపై దాడిని సిరిసిల్ల సాయిబాబా ఆలయం ప్రాంగణంలో ఈవో మారుతిరావు, సిబ్బంది ఖండించారు. దాడికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయ చైర్మన్ నారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయం ప్రాంగణంలో ఎర్రచందనం, ఉసిరి, మారేడు, కొబ్బరి చెట్లను నాటారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, నాయకులున్నారు.

సంక్షిప్త వార్తలు

• టీబీ ముక్తి భారత్ అభియాన్

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూఅర్బన్ కాలనీలోని టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్నవారు, రాత్రిపూట జ్వరం, అనుకోకుండా బరువు తగ్గిన వారికి వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ విశ్వేశ్వర్, గంగమరాజు, గంగధర్, లలిత, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

• సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల శివారులోని 67/1/1/2 సర్వే నెంబర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తహసీల్దార్ ముక్తార్ పాషా,సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశ్, విద్యుత్ శాఖ అధికారులు గురువారంపరిశీలించారు. ఇక్కడ ఎస్ఏ ఈ రమేశ్, ఆర్ఐ శివ/కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ తిరుపతి, గ్రామస్తులున్నారు.

• ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

తంగళ్లపల్లి: మండలకేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బొల్లారం చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పసుల సుధాకర్, బొల్లారం తిరుపతి, కరుణాకర్, డేవిడ్ రాజు, సంతోష్, రఘు, నానక్, ప్రేమ్, రాజయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

• చికిత్స పొందుతూ మృతి

వీర్నపల్లి: మండలంలోని మద్దిమల్ల ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొండమీద వేణుమాధవ్ (52) చికిత్స పొందుతూ మృతిచెందాడు. మండల విద్యాధికారి వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం విధులకు వెళ్తుండగా బైక్‌పై నుంచి కిందపడిపోయాడు. స్థానికులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య అరుణ, కుమారుడు సాయిగణేశ్, కూతురు విజిత ఉన్నారు.

• కేంద్ర మంత్రిని కలిసిన వంతడుపుల గ్రామస్తులు

ఇల్లంతకుంట: మండలంలోని వంతడుపుల గ్రామస్తులు గురువారం కేంద్రం మంత్రి బండి సంజయ్‌ను కలిశారు. గ్రామంలో మంచినీటి బావి మోటార్ చెడిపోయిందని, కొత్త మోటార్ మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. ముదిరాజ్ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా రూ.2లక్షల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి విశ్వకర్మ కిట్స్ 20 మంజూరు కాగా మంత్రితో పంపిణీ చేయించారు. కార్యక్రమంలో సామ బాల్‌రెడ్డి, చిమ్మనగొట్టు శ్రీనివాస్, గొడుగు అంజనేయులు, బాలరాజు, కనకయ్య, స్వామి, తదితరులున్నారు.

• ఆర్థికసాయం అందజేత

సిరిసిల్ల: జర్నలిస్ట్ గర్దాస్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా కుటుంబ సభ్యులను గురువారం బీఆర్‌ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తనవంతుగా రూ.20వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, జోగిని శంకర్, సిరిసిల్ల మాజీ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్, కల్లూరి రాజు, సత్తార్, కృపాల్, దేవరాజు తదితరులు ఉన్నారు.

• పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి

ఇల్లంతకుంట: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బుర్రకృష్ణ ప్రసాద్ గౌడ్, నారాయణ అన్నారు. మండలంలో సంఘం సభ్యత్వ నమోదును పలు పాఠశాలల్లో నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెంటాల రమణారెడ్డి, మండల అధ్యక్షుడు పచిమట్ల అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెల్ది కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.